
Dr.G.Rajesh
CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT
# INB TIMES
VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 03 | సంచిక : 142 | ఎడిటర్ : జి.రాజేష్ | సోమవారంం 17 ఆగష్టు 2026 | పేజీలు : 6 | వెల రూ. 4.00


## చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు

- కులం, మతం లేని ఏకైక జాతీయ పండుగ జెండా పండుగ
- ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
- అన్నిరంగాల్లో ఏపిని ముందువరసలో నిలబెట్టే ప్రయత్నం
- విజయవాడలో జెండా ఆవిష్కరణలో మంత్రి లోకేశ్


2లో

## చేతిలో జాతీయ జెండా.. గుండెలో బలమైన ఎజెండా

- దేశంకోసం త్యాగం చేసిన వారి స్ఫూర్తితో ముందుకు సాగాలి
- అమరావతిలో తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక జెండా
- అవిష్కరించి...ప్రసంగించిన సిఎం చంద్రబాబు వికాసం నుంచి వైభవం పైపు ఏపీ
- స్వర్ణాంధ్ర ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం
- అవకాశాలను ఆర్థిక శక్తిగా మారుద్దాం
- వచ్చే 20 ఏళ్లలో ప్రపంచాన్ని గెలవాలి
- వ్యక్తిగత విజయాలు దేశ నిర్మాణంలో భాగం

-సీఎం చంద్రబాబు



అమరావతి ఐఎన్‌బిటైమ్స్

మన చేతిలో జాతీయ జెండా ఉండాలి.. మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయ జెండాను ఎగుర వేశారు.ఏపీ రాజధాని అమరావతిలో తొలిసారిగా స్వాతంత్ర్య వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. మిగతా 2లో

## రాష్ట్రవ్యాప్తంగా క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు ప్రారంభం

- రాజమహేంద్రవరంలో సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకు
- ఆరు ప్రధాన క్లస్టర్ల పరిధిలో వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
- 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు తీరనున్న ముడి సరుకు సమస్య



రాజమహేంద్రవరం, ఐఎన్‌బిటైమ్స్

మన సాంస్కృతిక, వారసత్వ సంపద అయిన హస్తకళల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలోని ధవళేశ్వరం వద్ద అటవీ శాఖ ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకును శాసన మండలి సభ్యులు, స్థానిక శాసన సభ్యులు, అటవీశాఖ ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రధాన క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టారు. ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు రాష్ట్రవ్యాప్తంగా 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు ప్రధాన ముడిసరుకు మిగతా 2లో

## నెలాఖరులోగా వెలిగొండ,పోలవరం కెనాళ్ల ప్రారంభం

- వెలిగొండ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం రూ.600 కోట్లు చెల్లింపు
- జలవనరులశాఖ మంత్రి రామానాయుడు వెల్లడి


2లో

## ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనాలకు నిధుల విడుదల


2లో

రూ.22.50 కోట్లు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం

- ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీ

## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు


2లో

- 89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం
- బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానాలు
- సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# మహిళల ఆదాయం పెరగాలి... ఆరోగ్యం బాగుండాలి


మిగతా 2లో

- డ్వాక్రా మహిళల క్రమశిక్షణ దేశానికే ఆదర్శం
- గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ల నిర్మూలనకు మహిళలు చొరవ తీసుకోవాలి
- రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని దూరం పెట్టాలి
- స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి
- స్త్రీశక్తి ప థకానికి ఏడాది పూర్తి మహిళతో కలసి బస్సులో ప్రయాణించిన బాబు
- మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందని వివరణ

అమరావతి,ఐఎన్‌బిటైమ్స్

మహిళల ఆర్థిక సాధికారతే కుటుంబాల అభ్యున్నతికి మార్గమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మహిళల ఆదాయం పెరగాలని.. ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుండాలని.. అప్పుడే కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబాల స్థితిగతులను తెలుసుకుని, బాగా వెనుకబడిన కుటుంబాలను ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 'స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం' కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అమరావతి పరేడ్ గ్రౌండ్స్ నుంచి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన సీఎం తన క్యాంప్ కార్యాలయంలో వారికి తేనేటీ విందు ఇచ్చారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ

## ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోడీ

- వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ
- తొలిసారిగా పూర్తిస్థాయి వందేమాతర గీతాలపన
- పూలవర్షం కురిపించిన వాయుసేన హెలికాప్టర్లు


2లో

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని ఢిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. ఢిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. అనంతరం జాతీయ గీతం 'జనగణమన'ను ఆలపించారు.

## ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఆగస్ట్15: ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాను మోసుకెళ్లాయి. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జాతీయ గీతం 'జన గణ మన'తో పాటు వందేమాతరానికి ప్రభుత్వం సమాన హోదా కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం.. 'వందేమాతరం'ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు.

స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ సెర్చ్ ఇంజిన్ సంస్థ గూగుల్ ప్రత్యేక డూడుల్‌ను రూపొందించింది. ఇది భారతీయ వస్త్ర కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, వైవిధ్యాన్ని చాటిచెబుతోంది. 22 విభిన్న ప్రాంతీయ వస్త్ర సంప్రదాయాలను తెలియజేసే డిజైన్‌లు అందులో కనిపిస్తున్నాయి. చేతితో నేసిన ఈ వస్త్రాల డూడుల్ దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు, రైతులు, బ్లాక్-ప్రింటర్ల సామూహిక శ్రమను ప్రతిబింబిస్తోంది. జెండా ఎగురవేయడానికి ముందు ప్రధాని మోదీ రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళు లు అర్పించారు. అనంతరం ఎర్రకోట వద్ద గౌరవవందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

## చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు



విజయవాడ,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): ఆగస్టు 15 ఓ తేదీ మాత్రమే కాదని.. చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య మైదానంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ కులం, మతం లేని ఏకైక జాతీయ పండుగ జెండా పండుగ అనిఅన్నారు. ఎన్టీఆర్ జిల్లా తరఫున నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని.. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఇక్కడ వాతావరణం చూశాక స్కూల్ రోజులు గుర్తుకు వచ్చాయని తెలిపారు. జెండాలు కట్టి, పోటీల్లో పాల్గొని జెండా పండుగ రోజు బహుమతులు అందుకునే వాళ్లమని చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు. ప్రతి ఇంటి పైనా జాతీయ జెండా ఎగురవేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని తెలిపారు. విద్యా రంగంలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొస్తోందన్నారు. పాఠ్యపుస్తకాలపై సీఎం ఫొటో, తన ఫొటో లేదని, ర్యాంకులు సాధించిన విద్యార్థుల ఫొటోలను వేశామన్నారు. విద్యను ఉపాధి రంగానికి అనుసంధానం చేస్తున్నాం. రాజధాని అమరావతికి కేంద్రం చట్టబద్ధత కల్పించింది. పోలవరం నిర్మాణం, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ సాధించాం. అభివృద్ధి, సంక్షేమం మన ప్రభుత్వానికి జోడెద్దులు. పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చి రాష్ట్రానికి చిరునామాగా మారాయి. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఇంకా ఎన్నేళ్లు ఉద్యోగాలు, ఉపాధి కోసం పక్క రాష్ట్రాల వైపు చూస్తాం? అన్నిరంగాల్లో ఏపీని ముందువరుసలో ఉంచేందుకు కృషి చేస్తున్నాం.

## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

సంగారెడ్డి,ఆగస్ట్15 తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర పక్రియ అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీలోని నేతలు పదే పదే అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. ఃఖా హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి వాటినే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## మహిళల ఆదాయం పెరగాలి... ఆరోగ్యం బాగుండాలి



చదువుకుంటే మెరుగైన ఆలోచనలు వస్తాయని మంచి ఆలోచనలు వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం అన్నారు. అందుకే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజారోగ్యం మెరుగుపడేం దుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని, ప్రజలు తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్య అలవాట్లపైనా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సంజీవని వంటి కార్యక్రమాలతో ప్రజారోగ్యాన్ని కాపాడుతున్నామని చెప్పారు. మహిళలను ఒకప్పుడు చిన్నచూపు చూసేవారని ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిం దని చంద్రబాబు అన్నారు. మహిళలే ఎక్కువగా సంపాదించే పరిస్థితి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. డ్వాక్రా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. దీనికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు డ్వాక్రా సంఘాల ద్వారా పొదుపు ఉద్యమానికి తానే శ్రీకారం చుట్టాననే విషయాన్ని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. ప్రస్తుతం డ్వాక్రా సంఘాల ద్వారా సుమారు రూ.25 వేల కోట్ల పొదుపు సొమ్ము బ్యాంకుల్లో ఉందని తెలిపారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మహిళలు క్రమం తప్పకుండా తిరిగి చెల్లిస్తున్నారని ప్రశంసించారు. కొన్ని పెద్ద కంపెనీలు కూడా రుణాలు ఎగవేస్తున్న పరిస్థితుల్లో డ్వాక్రా మహిళలు మాత్రం తీసుకున్న రుణాలను ఠంచనుగా చెల్లిస్తున్నారని కొనియాడారు. పీ4 విధానం ద్వారా పేద కుటుంబాలకు చేయూతనిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## నెలాఖరులోగా వెలిగొండ,పోలవరం కెనాళ్ల ప్రారంభం

అమరావతి,ఆగస్ట్14 ఆగస్టు నెలాఖరులోగా వెలిగొండ, పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాళ్లను ప్రారంభించి నీరందిస్తామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకు వెలిగొండ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడించారు. గొడ్డలి పార్టీ ఐదేళ్లపాటు విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగానికి ప్రస్తుతం పునర్జీవం పోస్తూ ముందుకెళ్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టులో 77 శాతం పనులు పూర్తయ్యాయని, ఆ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగానూ తీర్చిదిద్దుతామని మంత్రి నిమ్మల చెప్పారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు రివర్ బేస్డ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నీటిని ఈ నెలాఖరులోగా అనకాపల్లికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు పుష్కలంగా నీరందుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. డేటా సెంటర్లు, ఇతర పారిశ్రామిక అవసరాలకు మూడు టీఎంసీల నీటిని లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా అందిస్తే సరిపోతుందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ ప్రాధాన్యంగా భావిస్తున్న 36 ప్రాజెక్టులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగునీటికి మాత్రమే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనాలకు నిధుల విడుదల

అమరావతి, రాష్ట్రంలోని ఇమామ్‌లు, మౌజన్ల గౌరవ వేతనాల చెల్లింపునకు కూటమి ప్రభుత్వం రూ.22.50 కోట్లను మంజూరు చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలల కాలానికి గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఈ నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంపై ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, వారి సంక్షేమం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ నిధుల మంజూరు నిదర్శనమని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇమామ్‌లు, మౌజన్లకు క్రమం తప్పకుండా గౌరవ వేతనాలు అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. మంత్రులు నారా లోకేష్, ఎన్.ఎం.డి. ఫరూక్ సహకారంతో మైనారిటీల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని అబ్దుల్ అజీజ్ తెలిపారు. రాష్ట్రంలోని ఇమామ్‌లకు నెలకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం అందుతుందని, మూడు నెలలకు ఒక్కో ఇమామ్‌కు రూ.30 వేలు, ఒక్కో మౌజన్‌కు రూ.15 వేలు చొప్పున అందనున్నాయని పేర్కొన్నారు. మంజూరైన రూ.22.50 కోట్లను ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవోకు విడుదల చేయాలని మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించిందని అబ్దుల్ అజీజ్ తెలిపారు

## చేతిలో జాతీయ జెండా..గుండెలో బలమైన ఎజెండా

(మొదటి పేజి (తరువాయి)



రాయపూడిలోని పరేడ్ గ్రౌండ్‌లో స్వర్ణాంధ్ర-2047 థీమ్‌తో వేడుకలు నిర్వహించారు. రాజధానిలో జరుగుతోన్న 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుక జరిగే వేదిక వద్దకు సీఎం కాన్వాయ్‌తో బుల్లెట్ ఎస్కార్ట్ చేరుకుంది. ఈ సందర్భంగా సీఎంకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాల గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. ఏపీఎస్పీ సహా వివిధ పోలీసు దళాల సన్నద్ధతను చంద్రబాబు సమీక్షిం చారు. అనంతరం పోలీసు బలగాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళం.. మార్చ్ పాస్ట్ నిర్వహించాయి. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు నేల కూడా స్వాతంత్య్ర సమరంలో తనదైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేళ ఏపీ ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్య్రమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమేనన్నారు. దేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం తీసుకొచ్చింది. నా దేశం, నా బాధ్యత అని ముందుకుసాగాలి. దేశం నాకు ఏం చేసిందని కాదు... దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలని కోరారు. 2047 నాటికి వికసిత్ భారత్... స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 100 ఏళ్ల స్వాతంత్య్ర వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్య్రం నుంచి సమృద్ధి వైపు... వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలన్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు ప్రారంభం



అయిన కలప కొరత సమస్య నుంచి విముక్తి కలిగించనున్నాయి. రాజమహేంద్రవరం సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులో ప్రస్తుతం 30 క్యూబిక్ మీటర్ల కలపను కళాకారుల కోసం అందుబాటులో ఉంచారు. వచ్చే ఐదేళ్లకు సరిపడా కలపను త్వరలో అందుబాటులో ఉంచుతామని అటవీ శాఖ అధికారులు తెలియజేశారు. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, మాధవమాల, శెట్టిగుంట కళాకృతులు, బొబ్బిలి వీణల కళాకారుల కోసం ఆయా ప్రాంతాల్లో వుడ్ బ్యాంకులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సతీమణి అన్నా కొణిదెలతో కలిసి వుడ్ బ్యాంకులో సిద్ధంగా ఉంచిన కలప, క్లస్టర్లవారీగా కళాకారులు తయారు చేసిన కళాకృతులను తిలకించారు. పవన్ చొరవతో ప్రతి బొమ్మపైనా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, కళాకారుడి వివరాలు, తయారీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్ద కళాకారులతో ముచ్చటించి, బొమ్మల తయారీ విధానాన్ని, కళాకారుల సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. వుడ్ బ్యాంకులో నిల్వ ఉంచిన కలప దుంగలపై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఆ దుంగను ఎక్కడి నుంచి సేకరించారు, ఆ చెట్టు వయస్సు, శాస్త్రీయ నామం తదితర వివరాలను అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సతీమణి అన్నా కొణిదలతో కలిసి కళా ప్రదర్శన తిలకించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పలు కళాకృతులు కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నీటిపారుదల సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, అటవీ, పర్యావరణ శాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ జ్యోతి, కన్జర్వేటర్ ఎన్. నాగేశ్వరరావు, ఇతర అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాల అలంకరణతో నగరంకు మరింత శోభ

అమరావతి, ఆగస్టు 14: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ, సచివాలయ భవనాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ప్రతిబింబించేలా సచివాలయంలోని ఐదు భవనాలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు. అసెంబ్లీ భవనాన్ని సైతం వివిధ రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో భవన సముదాయం విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గొలుపుతోంది. అసెంబ్లీ, సచివాలయ ప్రాంగణాల్లోని రహదారులకు ఇరువైపులా, సెంట్రల్ పార్కులో వివిధ రంగులతో కూడిన ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో మొత్తం ప్రాంగణం విద్యుత్ వెలుగులతో శోభాయమానంగా మారి పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కానరాని అభివృద్ధి...

## ఐదేళ్ల పాలనలో కార్పొరేటర్ల నిర్వాకం..



ఐ ఎన్ బి. టైమ్స్ ఆగస్టు 16 శేరిలింగంపల్లి అతిపెద్ద నియోజకవర్గంగా పేరు పొందిన శేరిలింగంపల్లి నేటి వరకు అభివృద్ధి కాకపోవడంతో నియోజకవర్గ ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు. స్వాతంత్రం సిద్ధించి 80 వసంతాలు పూర్తి చేసుకున్న అభివృద్ధి జాడ మాత్రం కనుమరుగు చేసిన నిర్వాహకం కార్పొరేటర్లలో స్పష్టంగా కనిపిస్తుందని విశ్వాసనీయ సమాచారం. చెరువుల మరమ్మత్తు కోసం గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వాటి మరమ్మతలు చేపట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారయ్యాయి. చెరువులలో ఇండ్లు. ప్రైవేట్ పాఠశాలలు నిర్మించుకున్న స్థానిక శేర్లింగంపల్లి ఎమ్మెల్యే కార్పొరేటర్లు అడిగే దిక్కులేక ఇలాంటి వ్యసనాలకు పాల్పడ్డారని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి.

**ఇల్లు లేని వాడికి ఇల్లు ఇవ్వమంటే.. ఉన్నోడికి ఇచ్చిన ఎమ్మెల్యే...**




ఇల్లు లేని నిరుపేదలు లక్షలాదిమంది శేర్లింగంపల్లిలో ఓటరుగానే మిగిలిపోయారు. పేదలకు ఆసరాగా ఉండాల్సిన ఎమ్మెల్యే పనితీరు బాగాలేదని పలు డివిజన్ల ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. స్థానిక ఎమ్మెల్యే సీఎంను కలిసి సంభాషించినప్పుడు ప్రజలకు మంటలేస్తుందని ఆరోపణలు వస్తున్నాయి. నియోజకవర్గాన్ని ఏం ఉద్ధరించాడనే మాటలు మాట్లాడుతున్నాడు. ఆయన ఆస్తులు పాస్తులు ఆయన బంధు వర్గం బలపడేందుకు శేర్లింగంపల్లి నియోజక వర్గాన్ని అడ్డుపెట్టుకున్నాడని విశ్వాసమే సమాచారం. తాజా మాజీ కార్పొరేటర్లకు తగిన బుద్ధి చెప్పే అవకాశాలు రాబోయే ఎన్నికలే ప్రత్యక్ష సాక్షాలని ఓటర్లు అనుకుంటున్నట్లు తెలిసింది.

**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ చర్య తీసుకోవాలి..**

విచ్చలవిడిగా ప్రభుత్వ సీఎంఆర్ఎఫ్. ఇండ్లు లేని వారికి ఇండ్లు పంపిణీలో ప్రస్తుత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అవకతవగాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయని. ఈ విషయమై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ మూడో కన్నుతో నిఘా పెట్టాలని ఓటర్లు వేడుకుంటున్నారు. ప్రజలు మెచ్చే ఒక లీడర్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా ( ప్రజల్లో అవసరాలకు అనుగుణంగా ఆదుకునే వకీలుగా ) ప్రజలు






నమ్ముకున్నారని సమాచారం. గుల్మోహర్ పార్కులో ఉన్నవాళ్లకే రెండు రెండ్లు ఇండ్లు ఇప్పించడం ఎమ్మెల్యేకు తగిన పనేనా. కనీసం అలాంటి వాళ్ళు చెబితే ఓట్లు కూడా పక్క వారు వేయరని తెలిసిందే. అలాంటి వారిని ఎమ్మెల్యే దగ్గర పెట్టుకోవడం విశ్వాసనీయమైన పని కాదన్నారు. 106 డివిజన్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ చాలా బలహీనంగా ఉందని. దానిని బలోపేతం చేయడానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

వివిధ పోస్టులు కొంతమందికి చిన్న ఫలితం లేకపోయేదని. నామ్కే వస్తే పదవులు ఉపయోగిస్తున్నారు తప్ప ప్రజలను ఆకర్షించే విధానాలు వారి దగ్గర అనుభవం లేదని స్పష్టంగా ప్రజలకు తెలిసిపోయింది. ఏది ఏమైనా రాబోయే కార్పొరేటర్ ఎన్నికల సమయం వరకు కొత్త 106 డివిజన్ కార్యవర్గం ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 16:
కాజీపేట లో గీతన్న ల సమస్య గీతాలు చైతన్య యాత్రకు కెవిపిఎస్ వృత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య వృత్తిదారుల, సంఘం జిల్లా నాయకులు జంపాల రమేష్ మాట్లాడుతూ.. గీతా కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ రూ. 40 వేలకు పెంచాలని, ప్రమాద మృతుల ఎక్స్రేషియాను రూ. 10 లక్షలకు పెంచాలని, పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల ప్రమాణస్వీకారం మహోత్సవం





ఐ ఎన్ బి టైమ్స్ పెనుగంచిప్రోలు ఆగస్టు 16: శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం ఈరోజు ఘనంగా నిర్వహించడమైనది ముందుగా ధర్మకర్తల మండలి సభ్యులందరూ శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జివిడిఎన్ లీల కుమార్ వారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు తదుపరి ధర్మకర్తల మండల సభ్యులు అందరూ చుంచు రమేష్ బాబు ని ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి లీలా కుమార్ ధర్మకర్తల మండలి వారి సహకారంతో దేవస్థానం అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు ధర్మకర్తల మండలి సభ్యులు మరియు చైర్మన్ మాట్లాడుతూ నిజాయితీగా అధికారులు మరియు దేవస్థానం సిబ్బంది సహకారంతో శ్రీ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేసినారు ఆలయ అధికారులు సిబ్బంది ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులందరికీ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసిశ్రీ అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేసినారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ ఆదర్శాలకు పునరంకితం..

- **ప్రధాన న్యాయమూర్తి పిలుపు..**
- **తెలంగాణ హైకోర్టు ఏడాదిలో 88.56% కేసులను పరిష్కరించింది.**



ఐ ఎన్ బి టైమ్స్ (రంగారెడ్డి ఆగస్టు 16).రాజ్యాంగంపై అచంచలమైన విశ్వాసాన్ని పునరుద్ఘాటించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే సంస్థలను బలోపేతం చేయడం ద్వారా స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన ఆదర్శాలకు న్యాయవ్యవస్థ పునరంకితం కావాలని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ పిలుపునిచ్చారు.తెలంగాణ హైకోర్టులో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తూ, "భారత ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి సేవ చేసేందుకు మనమందరం ఐక్యత, కరుణ, ఉమ్మడి నిబద్ధత స్ఫూర్తితో కలిసి పనిచేద్దాం"అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.కోర్టు పనితీరును హైలైట్ చేస్తూ, గత ఏడాది కాలంలో దాఖలైన కేసులలో 88.56% కేసులను తెలంగాణ హైకోర్టు పరిష్కరించిందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. బెంచ్ బార్‌ల సమిష్టి కృషితో మాత్రమే కేసుల నాణ్యమైన, వేగవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన నొక్కిచెప్పారు. ఈ పవిత్రమైన కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో బార్‌ల నిరంతర మద్దతు, సహకారాన్ని ఆయన కోరారు.తెలంగాణ న్యాయవ్యవస్థను బలోపేతం చేయడానికి చేపట్టిన పలు ముఖ్యమైన కార్యక్రమాలను ప్రధాన న్యాయమూర్తి వివరించారు. వీటిలో రాజేంద్ర నగర్‌లోని కొత్త హైకోర్టు భవన సముదాయంలోని జోన్ ××కు శంకుస్థాపన చేయడం కూడా ఉంది. అంచనా వేసిన 24.44%కు గాను ఈ పనులు సుమారు 20.25% పురోగతిని సాధించాయి.ఇతర కార్యక్రమాలలో భాగంగా, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులలో బాలలకు సంబంధించిన చట్టాలు, న్యాయం పొందే అవకాశంపై చట్టపరమైన అవగాహనను పెంపొందించడానికి పాఠశాల విద్యాశాఖతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా,1,753 మంది పాఠశాల ఉపాధ్యాయులకు. బాలలకు సంబంధించిన చట్టాలపై, ముఖ్యంగా 'మంచి స్పర్శ, చెడు స్పర్శ'పై ప్రత్యేక దృష్టి సారించి శిక్షణ ఇచ్చారు. సాంకేతిక రంగం విషయానికి వస్తే, హైకోర్టు, జిల్లా న్యాయవ్యవస్థ అంతటా ఈ-ఫైలింగ్, ఇతర డిజిటల్ కోర్టు సేవలను విస్తరించినట్లు ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. ఐసీజేఎస్‌తో అనుసంధానించబడిన ఎన్ఎస్‌టీఈపీ పోర్టల్ ద్వారా క్రిమినల్ ప్రక్రియల (ఈ-సమన్స్) జనరేషన్, ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిషన్‌ను సులభతరం చేశారు. దీనివల్ల సీసీటీఎన్ఎస్ ద్వారా పోలీస్ విభాగానికి తక్షణమే పంపడం, కోర్టులు ఎలక్ట్రానిక్‌గా స్వీకరించడం వంటివి సాధ్యమయ్యాయి.ఐసీజేఎస్ ద్వారా ఈ-ప్రిజన్స్, తెలంగాణ పోలీస్ సీసీటీఎన్ఎస్/ఈ-పోలీస్‌తో ఎన్‌సీసీఐఎస్ 4.0ను అనుసంధానించడం వల్ల ఈ-ఎఫ్ఐఆర్‌లు, ఈ-ఛార్జ్ షీట్లు, సీఎన్ఆర్‌లు, ఈ-సమన్స్‌లు, ఖైదీల సమాచారంతో సహా క్రిమినల్ జస్టిస్ సమాచారాన్ని ఎలక్ట్రానిక్‌గా సజావుగా మార్పిడి చేసుకోవడం సాధ్యమైంది.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగేస్తే

## ఎంతటి వారినైనా ఉపేక్షం



ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఆగస్టు 16: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండానిర్వహించేందుకు టౌన్ పోలీసులు ముందస్తు భద్రతా చర్యలను ముమ్మరం చేశారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లు మరియు గతంలో వివిధ నేరాలకు పాల్పడిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు నందిగామ టౌన్ సీఐ శ్రీను తెలిపారు.ఈ సందర్భంగా నందిగామ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షీట్ హోల్డర్స్‌ను ఉద్దేశించి సీఐ శ్రీను మాట్లాడుతూరాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లు మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం బైండోవర్ చర్యలు చేపడుతున్నట్లుతెలిపారు. ఎన్నికల సమయంలో ఎటువంటి గొడవలు, బెదిరింపులు, దాడులు, గుంపులుగా చేరి అశాంతికి కారణమయ్యే చర్యలు లేదా ఇతర అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వ్యక్తిగత విభేదాలను ఎన్నికల సమయంలో గొడవలుగా మార్చుకోవద్దని సూచించారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి ప్రయత్నించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదేవిధంగా, ఎన్నికల ప్రక్రియలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు ఎలాంటి పుకార్లను నమ్మకుండా, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించినప్పుడు వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదుఅని సీఐ శ్రీను పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ టౌన్ ఎస్సైలు సూర్య వంశీ , మహతి నందిగామ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హామీలను అమలు చేయాలి..

**ఆగస్టు 15 నుంచి 21 వరకు సిపిఐ బస్సు యాత్ర..**



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 16 శేరిలింగంపల్లి:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రంగారెడ్డి జిల్లా డిమాండ్ చేసింది. ప్రజా సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు ఆగస్టు 17 నుంచి 21 వరకు సిపిఐ ఆధ్వర్యంలో బస్సు యాత్ర ఆగస్టు 17 నుండి 21 వరకు నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు విస్మరించడం సరికాదన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రైతులు--కార్మికుల సమస్యలు తదితర ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరిం చాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం నిర్దేశించిన ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం, సమానత్వ విలువలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు సిపిఐ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు

.ఆదివారం సాయంకాలం నాలుగు గంటలకు గచ్చిబౌలిలో శేరిలింగంపల్లిలోకి ఎంటర్ అయ్యి అంజయ్య నగర్ కొత్తగూడా కొండాపూర్ లో భారీ బహిరంగ సభ ఉంటుంది ఈ సభను శేర్లింగంపల్లి బడుగు బలహీన వర్గాలు సిపిఐ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు.ఆగస్టు 18ఉదయం గచ్చిబౌలి నుండి వేరే మండలంలలో బస్సు యాత్ర వెళు తుందన్నారు.సిపిఐ చేపట్టే బస్సు యాత్రలో ప్రజలు, కార్మికులు, రైతులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కామ్రేడ్ టి. రామకృష్ణ పిలుపునిచ్చారు.

# అంగన్వాడీ కేంద్రాలలో బాలింత

## చిన్నపిల్లలకు పోషక పదార్థాలు అందడం లేదు..

### మాయమవుతున్న పోషక పదార్థాలు..

ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్ట్ 16 శేరిలింగంపల్లి.
బాల బాలికలకు, గర్బవతులకు ముఖ్యంగా పేద వారి పిల్లలకు, పేద మహిళలకు పుష్టికరమైన ఆహారము అందటంలేదని, వారికి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో భారత ప్రభుత్వము, ఆంగన్వాడీ కేంద్రాల వ్యవస్థను ప్రవేశ పెట్టింది. ఆంగన్‌వాడీ కేంద్రం సిబ్బందికి, కేంద్ర ప్రభుత్వం కొంత వాటా, రాష్ట్రప్రభుత్వం కొంత వాటా కలిపి, జీతంగా ఇస్తాయి. ప్రభుత్వం ఇచ్చే వేతనం ఈ కేంద్రాలలో సేవలు అందించే ఆంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది (కార్యకర్త) కి కేంద్ర ప్రభుత్వము, రూ. 1500, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము రూ.700 మొత్తం రూ.2200 ఇస్తుంది. ఆంగన్‌వాడీ కేంద్రంలోని సహాయకులకు కేంద్ర ప్రభుత్వము రూ.750, రాష్ట్ర ప్రభుత్వము రూ.500 మొత్తం రూ. 1250 ఇస్తుంది. 2011 ఫిబ్రవరి 28 నాటి బడ్జెట్టులో వీరికి ఇచ్చే జీతం రెట్టింపు చేసారు. కార్యకర్తకు రూ.1500 నుంచి రూ.3000 పెంచారు (కేంద్ర ప్రభుత్వం రూ.3000 ం ఆం.ప్ర. ప్రభుత్వం రూ.700 మొత్తం రూ.3700 ఒక కార్యకర్తకు అందుతుంది). సహాయకులకు రూ. 750 నుంచి రూ.1500 కేంద్ర ప్రభుత్వం పెంచింది (కేంద్ర ప్రభుత్వం రూ.1500 ం ఆం.ప్ర. ప్రభుత్వం రూ.500 మొత్తం రూ.2000 ఒక సహాయకునికి అందుతుంది). దేశ వ్యాప్తంగా 22 లక్షలమంది ఆంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు ఉన్నారని అంచనా. పెంచిన జీతాలు 2011 ఏప్రిల్ 1 నుంచి అమలు లోకి వస్తాయి.
అంగన్వాడి లోగో
పెనుమాకలో అంగన్వాడి కేంద్రం
పెనుమాకలో అంగన్వాడి కేంద్రం
అంగన్వాడీ వర్కర్ విధులు.
అంగన్వాడీ కార్మికుల ప్రాథమిక ఉద్యోగం చాలా ముఖ్యం, సాధ్యం అత్యంత సమర్థవంతమైన రీతిలో నిర్వహించడం అవసరం. వారు నవజాత శిశువులు కోసం సంరక్షణ అందించడానికి, 6 సంవత్సరాల లోపు వయసు అన్ని పిల్లలు రోగ నిరోధకాలు అని నిర్ధారించడానికి అవసరం. వారు గర్భిణీ స్త్రీలు కోసం, వారు ధనుర్వాతం వ్యతిరేకంగా రోగ నిరోధకాలు అని భరోసా గర్భ సంరక్షణ అందించడానికి భావిస్తున్నారు.ఈ అదనంగా వారు నర్సింగ్ తల్లులకు పోస్ట్ నాటల్ సంరక్షణ అందించడానికి.ఇవి ప్రాథమికంగా పేద, పోషకాహారలోపాన్ని వాటిపై దృష్టి నుండి, వారు 6 సంవత్సరాల లోపు వయసు పిల్లలు, నర్సింగ్, గర్భిణీ మహిళలకు అనుబంధ పోషకాహారం అందించడానికి.వారు సాధారణ ఆరోగ్య, మహిళలకు వైద్య పరీక్షలు అప్లను 15- 49 సంవత్సరాల వయసుగల జరుగుతాయి, అన్ని మహిళలు, పిల్లలు ఈ చెక్-అప్లను యాక్సెస్ కలిగి ఉండేలా.వారు మధ్య 3, 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు ప్రీ-స్కూల్ విద్యను అందించే దిశగా పనిచేస్తాయి.

### అంగన్వాడీ వర్కర్ బాధ్యతలు..

మహిళలు మంత్రిత్వ శిశు అభివృద్ధి అంగన్వాడీ కార్మికుల బాధ్యతలు మార్గదర్శకాలు వేయడంతోపాటు.ఈ దత్తత కుటుంబాలకు ప్రేరేపించడం, కమ్యూనిటీ మద్దతు, అన్ని కుటుంబాల సాధారణ శీఘ్ర సర్వేలు నిర్వహించడం ముందు పాఠశాల కార్యకలాపాలు నిర్వహించడానికి, మొదలైనవి, ఎలా రొమ్ముపాలు మీద ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు కుటుంబాలకు ఆరోగ్య, పోషకాహార విద్యపై అందించడానికి, ఈ కార్యక్రమం అమలు చురుకుగా పాల్గొనటం చూపిస్తున్న ఉన్నాయి కుటుంబ నియంత్రణ, పిల్లల పెరుగుదల, అభివృద్ధి గురించి తల్లిదండ్రులు విద్య, సామాజిక అవగాహన కార్యక్రమాలు మొదలైనవి నిర్వహించి యువ అమ్మాయిలు, తల్లిదండ్రులు విద్యావంతులను అందువలన న పిల్లల్లో వైకల్యాలు గుర్తించడానికి, కిషోరి శక్తి యోజన అమలు, అమలుకు సహకరిస్తారు.

### పర్యవేక్షణ..

ప్రతి 40 - 65 అంగన్వాడీ కార్మికులకు ఒక ముఖ్య సేవికా పర్యవేక్షణలో జరుగుతున్నాయి. వారు ఉద్యోగ శిక్షణ అందజేస్తారు.అంగన్వాడీ కార్మికులు బాధ్యతలు ప్రదర్శన ఇవ్వడంతో పాటు, వారు అటువంటి ఎవరు తక్కువ ఆర్థిక స్థితి నుండి కార్యక్రమం నుండి లాభం ఉంటాంది, పర్యవేక్షించడం ఇతర విధులు - ప్రత్యేకంగా పోషకా హారలో పాన్ని వర్గానికి చెందిన వారికి;పిల్లలు, వారి బరువులు కలపాలని వయస్సు, బరువు కోవడానికి అంగన్వాడీ కార్మికులు మార్గనిర్దేశం;ప్రభావవంతమైన పద్ధతులు, ఉదాహరణకు, తల్లులు ఆరోగ్య, పోషకాహార విద్యపై అందించడంలో ప్రదర్శించేందుకు;, అభివృద్ధి వివరించడానికి అంగన్వాడిలు, కార్మికుల గణాంకాలు నిర్వహించడానికి. ముఖ్య సేవిక తరువాత చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్స్ ఆఫీసర్ నివేదిస్తారు.

### ప్రయోజనాలు.

మన భారతదేశం అధిక జనాభా, అందువల్ల అసంతులన ఆహారం, పేదరికం, పసిపిల్లల మరణాల రేట్లు బాధపడు తున్న దేశం. ఆరోగ్య, మరణాల సమస్యలు ఎదుర్కోవడానికి వైద్య, ఆరోగ్య సంరక్షణ నిపుణులకు ఒక గొప్ప అవసరం ఉంది. దురదృష్టవశాత్తు భారతదేశం నైపుణ్యం నిపుణులు కొరత ఉంది. అందువలన, అంగన్వాడీ వ్యవస్థ ద్వారా, దేశం సరసమైన, స్థానిక జనాభా కోసం అందుబాటులో ఉంటాయి మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు దాని లక్ష్యం కలిసే ప్రయత్నిస్తున్నారు.పలు రకాలుగా ఒక అంగన్వాడీ కార్యకర్త గ్రామీణ జనాభా వెళ్ళడము ఒక వైద్యుడు కంటే మెరుగైన అమర్చారు. కార్మికుడు వ్యక్తులతో నివసిస్తున్నారు, ఆమె ఆరోగ్య సమస్యలు కారణం గుర్తించడానికి, అందుకే వాటిని ఎదుర్కోవడానికి నుండి ఒక మంచి స్థానంలో ఉంది.ఆమె ప్రాంతంలో ఆరోగ్య స్థితి యొక్క ఒక చాలా మంచి అంతర్దృష్టి ఉంది.అంగన్వాడీ కార్మికులు నైపుణ్యం గల లేదా నిపుణులకు అర్హత లేదని రెండవది అయితే వారు మంచి సామాజిక నైపుణ్యాలు విధంగా ప్రజలను సంకర్షణ సులభతరం చేస్తూ ఉంటుంది. ఇంకనూ, ఈ కార్మికులు గ్రామం నుండి, వారు వాటిని సులభతరం చేస్తుంది ఇది విశ్వసనీయమైనవి ప్రజలు సహాయం. చివరి కానీ కనీసం, అంగన్వాడీ కార్మికులు ప్రజల మార్గాలు బాగా తెలుసని భాష సౌకర్యవంతంగా ఉంటుంది, గ్రామీణ జానపద తెలుసు వ్యక్తిగతంగా వాటి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు గుర్తించడానికి, నిర్ధారించడానికి కోసం ఇది చాలా సులభం చేస్తుంది వారి సమస్యలు పరిష్కారమవుతాయి అని.

### సవాళ్లు, పరిష్కారాలు..

అంగన్వాడిలు విశ్వవ్యాప్తంగా అన్ని అర్హత గల పిల్లలు, వారి తల్లులు అందుబాటులో అన్న ప్రజా విధాన చర్చలు ఉన్నాయి.ఈ బడ్జెట్ కేటాయింపులు గణనీయంగా పెరగటానికి, అంగన్వాడిలు పెరుగుదల 16 లక్షల కేంద్రాలు కావాలి.అంగన్వాడి అధికారులు, వారి సహాయకులు, సాధారణంగా పేద కుటుంబాల నుంచి మహిళలు వారు సిబ్బంది ఉంటాయి.కార్మికులు ఇతర ప్రభుత్వ సిబ్బంది వంటి సమగ్ర విరమణ ప్రయోజనాలు శాశ్వత ఉద్యోగాలు లేదు.వర్కర్ నిరసనలు (అన్ని భారతదేశం అంగన్వాడీ వర్కర్స్ ఫెడరేషన్), ఈ అంశంపై బహిరంగ చర్చల్లో జరుగుతున్నాయి.కొన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అవినీతి ఆవర్తన నివేదికలు, మహిళలపై నేరాలు ఉన్నాయి.అంగన్వాడీ-మరమ్మత్తుకు పిల్లలు రోగాల బారిన పడటం లేదా చనిపోయే ఉన్నప్పుడు చట్టపరమైన, సామాజిక సమస్యలు ఉన్నాయి.2008-2009 బడ్జెట్ ప్రకటించడంలో, అప్పటి భారత ఆర్థిక మంత్రి పి చిదంబరం జీతాలు నెల, సహాయకులు రూ 1500 అంగన్వాడీ కార్మికులకు పెంచవచ్చు అని నెలకు రూ 750 పేర్కొంది. 2008 మార్చిలో ప్యాక్ ఫుడ్స్ ఆహార భాగంగా పనిచేశాడు కావాలో లేదో గురించి చర్చ జరిగింది.నోబెల్ బహుమతి విజేత అమర్త్య సేన్, సహా ప్రతికూల సమీక్షలను, పిల్లల ద్వారా సేవించాలి మాత్రమే ఆహారం అవుతుంది. అని మాట్లాడుతూ అంగీకరించలేదు. ప్రైవేట్ రంగం భాగస్వామ్యంతో పెరుగుతున్న కోసం ఐచ్ఛికాలు కొనసాగుతూనే ఉన్నాయి.బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్: ఒక ప్రథమ ఉద్దేశంలో ఈ కేంద్రం ఉత్తర ప్రదేశ్ లో 27 అత్యంత వెనుకబడిన జిల్లాల్లో ప్రారంభించి అంగన్వాడిలు పని సాంఖ్యీకరించడానికి సెట్. అంగన్వాడిల ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ స్కీమ్ (ఐసీడీఎస్) కింద రోగనిరోధకత ఆరోగ్య చెక్ అప్లను, పోషకాహార విద్యపై తనపై కలిగిన ఆరోగ్య మంత్రిత్వ శాఖతో విలీనం చేయబడుతుంది డేటా రికార్డ్ చేయడానికి టాబ్లెట్ కంప్యూటర్లు అందిస్తారు.

ఇతర అధికారిక పథకాలు తొ అనుసంధానం..








ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ (భారతదేశం) పథకం ఈ ఈశాన్య రాష్ట్రాలు తప్ప కమ్యూనిటీ ద్వారా అందించబడింది భావించారు వంటి భవనాల నిర్మాణానికి నియమం లేదు.వాటి కొరకు, ఆర్థిక మద్దతు రూ .175,000 ఒక యూనిట్ ఖరీదు 2001-02 నుండి భవనాల నిర్మాణ ఇవ్వడమైనది.
పథకాన్ని బలపరిచేటటువంటి భాగంగా, ఐసీడీఎస్ పథకం పునర్నిర్మాణ, ప్రభుత్వం రూ వ్యయంతో 200,000 అంగన్వాడీ సెంటర్ భవనాలు నిర్మాణం కేటాయిస్తు ఆమోదించిబడింది.ఆ సమయంలో కేంద్రం, రాష్ట్రాలు.మధ్య 75:25 ఖర్చు భాగస్వామ్య నిష్పత్తి అలాగే దశల పద్ధతిలో శ×× ప్రణాళికా కాలంలో 450,000 యూనిట్ కు అని నిర్దేశించబడింది.
ఇంకా, నిర్మాణం మహాత్మా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంఎన్ఆర్ఇజిఎ) కింద ఒక అనుమతి సూచించే వంటివి ప్రకటించబడింది. భవనాల నిర్మాణ ఎంఎన్ఆర్ఇజిఎతో ఏకీభవించటంలో చేపట్టొచ్చు.

### విమర్శలు..

నివేదికలు సమాహారం సూచించిన ప్రకారం ప్రముఖ దినపత్రిక, ది టైమ్స్ ఆఫ్ ఇండియా ద్వారా అంగన్వాడీ పనిచేస్తున్నదని. మొదటి నివేదికలో నుండి కోట్ చేయడానికి,అంగుల్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రానికి ఇద్దరు పిల్లలు శుక్రవారం ఒక ఫ్రీక్ ప్రమాదంలో మరణించాడు. ఒక రెయిన్వాటర్ నిండిన పిట్ వారి అంగన్వాడీ కేంద్రానికి సమీపంలో తవ్వి లో వారు మునిగిపోయారు. పిల్లలు ప్రియాంక డాష్, మోనాలిసా నాయక్ ఉన్నారు. బనారపాల గ్రామ పోలీసు పరిమితులు, ఇక్కడ నుండి 20 కిలోమీటర్ల పరిధిలో టెంటులోహత గ్రామం ఉన్నది. సంఘటనను వారు ఉండగా ఆ సెంటర్ కి పదుతున్న వర్షం వల్ల నానబట్టిన ఇటుక గోడ వాటి మీద పడిపోయింది. ఒక అంగన్వాడీ కేంద్రం ఏడుగురు పిల్లల్లో నాయగఢ్ జిల్లా వారు మరణించారు. తర్వాత రెండు నెలల వస్తుంది.వారి మధ్యాహ్న భోజనం..

ఆర్థిక సంవత్సరం 2011-12 తన బడ్జెట్ ప్రసంగంలో అంగన్వాడి పథకం పరిపాలనకు పేద రాష్ట్ర మెరుగుపర్చడానికి ఒక తీరని ప్రయత్నంలో, అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ జీతం అంగన్వాడీ కార్మికులకు నెల, సహాయకులు రూ 3000 రూ 1500 నెలకు పెంచారు - ప్రభుత్వ కార్యాలయంలో అసిస్టెంట్ జీతాలకి పదో వంతు.